# వెనక జనమ బాసలు

క్రితం జన్మలో నేనెవరినని ? నాకు పెళ్ళయిందా ? పిల్లలున్నారా ? ఏ వుద్యోగం చేసేవాణ్ణి ? ఇలా గతజన్మ వైభవాలని తెల్సుకోవాలని ప్రతి వాళ్ళకీ కాస్తోకూస్తో ఉత్సాహం లేనట్టు నటిస్తాం. అటువింటి అవకాశం వచ్చినరోజున పరిణామాలు ఎలా వుంటాయో నే కళ్ళారా చూసేను.

నాకో మిత్రుడున్నాడు. వాడు కంటితో చూస్తేవేగానీ ఏదీ నమ్మనంటాడు. మతం లేదు. స్వర్గనరకాలు , మళ్ళీ పుట్టడాల్లో అసలే నమ్మకం లేనివాడు. అటువంటివాడు ఈమధ్యన గతజన్మ వైభవాన్ని తెల్సుకోగలిగేడు. పైగా నువ్వెవరో తేల్చిపారేస్తా రమ్మని పగలూ, రాత్రిళ్ళూ సవాళ్ళు చేస్తున్నాడు. పైగాపూజలు పునస్కారాలు , దోనాలు , దర్మాలు వగైరా కార్యక్రమాల్ని తు.చ తప్పకుండా పాటిస్తున్నాడు. పదిమందికి పెట్టండే మళ్ళీ పదిమందికి పెట్టందే మళ్ళీ జన్మకి పెట్టుబడి అని ప్రతివాళ్ళని పట్టుకు మరీ చెప్తున్నాడు. అసలిదంతా ఎలా మొదలయ్యిందంటే , ఒకరోజు ఎవరినో రిసీవు చేసుకోటానికి రైల్వేస్టేషనుకెళ్ళి, బండి లేటు కావటంతో ఫ్లాట్ ఫారం పైన అటై ఇటూ పచార్లు చేస్తూ. పొరపాటున తలదగ్గర నించి, కాళ్ళదాకా ముసుగు తన్ని నిద్రపోతున్న ఒక శాల్తీ కాళ్ళు తొక్కేట్ట. కాలు తొక్కించుకున్న ఆ వ్యఇక్త గటుక్కున లేచి కూర్చుని ‘ కళ్ళకి అప్పుడే మసకొచి4ందా మాధవయ్యా ’ అన్నాట్టదాంతో కంగారు పడి నా పేరు మాధవయ్యా కాదు ఫలానా , మీరు పొరపడుతున్నారు అన్నాట్ట. ఆ వ్యఇక్త నిర్వికారంగా నవ్వి, నే మాట్లాడుతున్నది నీ వెనక జన్మ గురించి అటంఊ మొదలుపెట్టి రఅగంట సేపు పూసగుచ్చినట్టు అన్ని చెప్పాట్ట. గత జన్మ్లో వీడి పేరు మాధవయ్యట, బస్సు స్టాండులో అరటిపళ్ళు అమ్ముకునేవాట్ట. బ్రహ్మచారిగానే తనువు చాలించాట్ట. వీరు ప్రేమించిన అమ్మాయి లారీ డ్రయివరుతో పారిపోతే వీడికి విరక్తిపుట్టి, పెళ్ళి మానేశాట్ట.

బ్రహ్మచారి తనువు చాలించాట్ట. పళ్ళు ఎత్తుగా వుండేవిట. ఎర్రగా వుండేవాట్ట. ధోవతి, ఖద్దరు బనీను ధరించేవాట్ట. ఇదంతా చెప్పి ఆ వ్యక్తి దూరంగా పచ్చజెండా పట్టుకునిల్చున్న స్టే2న్ మాస్టర్ని చూపించి వాడెవడో తెల్సా అనడిగితే వీడు తెలీదంటే, వాడే నీ ప్రియురాల్ని తీసుకుపోయిన లారీ డ్రైవరు. కావాలంటే వాడి దగ్గరగా వెళ్లి చూడు, చూసిన మొహంలా అనిపిస్తుంది అన్నాట్ట. పరీక్షకి వీడు వెళ్ళి ఆ స్టేషన్ మాస్టార్ని బాగా క్లోజప్పులో చూస్తుంటే ఆయన మిమ్మల్ని ఎక్కడో చూసినట్టుందే అన్నాట్ట.

వీడికీ అలాగే అనిపించిందిట. దాంతో ఆ వ్యక్తిని వూళ్ళోకి తీసుకొచ్చి ఇప్పటికీ పదిమందికి గత జన్మ వివరాలు చెప్పించాట్ట %. వాడు చెప్పినదాని ప్రకారం వీడి భార్య క్రితం జన్మలోజాయన పేరుపొందిన ఆయుర్వేదం డాక్టరుట. రెండుమూడు గ్రామాలకి ఈయనొక్కడే వైద్యుడు కావటం చేత రెండు చేతులా సంపాయించి పాము కాటుకి చనపోయేట. ఓనురుగారికి జన్మమారినా ఇప్పటికీ పాము పోలేదట.

క్రింత జన్మ ఛాయలు పూర్తిగా పోవు, కొన్నయినా వుండి తీరతారని ఆ వ్యక్తి చెప్పటంతో వీడు ఆఫీసుకి శలవుపారేసి గత జన్మ వివరాని, ఈ జన్మ సంగుతులతో బేరీజు వేసుకుంటూ కూర్చుంటూన్నాడు. పైగా లీలగా ఒక్కొక్క సంగతి గుర్తుకొస్తోందంటున్నాడు. ఆ రోజుల్లోని బస్సుస్టాండు, అరటి పళ్ళ వ్యాపారం, కాఫీ పాక హొటలు వారి కూతురు, తను ఆమెకి మనసివ్వంట..... ఆమె చెయ్యివ్వటం. ఇలాగా – కాకపోతే ఒక జన్మలో అరటి పళ్ళు అమ్మితే, పక్క జన్మలో ప్రభుత్వోద్యోగిఅవుతాడా, అయితే ఈ రెండింటికి ఏమిటి సంబంధం అనే అంశంపైన తీవ్రంగా అలోచించడామే కాకుండా చర్చలు, గోష్టులు నిర్వహిస్తున్నాడు. నన్నూ ఆ వ్యక్తిని కలవమంటున్నాడు. మొహం చూసి మొత్తం చెప్పేస్తాడుట. కానీ నాకే ధైర్యం చాలటం లేదు. ఇకతం జన్మలో నేనో రాజకుమారుడిననీ అందంగా వుండేవాడినన, పక్కదేశం రాజకుమారిని ఎత్తుకొచ్చి వివాహం ఆడేనని అనుకోవటంలో థ్రిల్లు, తృప్తీనూ. తీరా ఆ వ్యక్తి నన్ను చూడంగానే వీడా, కాఫీ కప్పులు కడిగేవాడనో, జేబులుకొట్టి బతికేవాడిననో , అదీ ఇదీ కాక వీధుల్లో పడి ముష్టెత్తుకు బతికేవాడిననో చెప్పాడంటే తిండి సహించదు, నిద్రపట్టదు.

------- అయ్యిపోయింది -------